# (దా)రుణ భావన

- ఎమ్మెస్వీ గంగరాజు

ఆఫీస్ చేరుకున్నాక నా సీట్లో కూర్చోబోతూ పినాకపాణిగారి సీటువైపు రోజులాగే చూసాను. కుర్చీ ఖాళీగా ఉండడం కొంచెం ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే ఆఫీస్ టైంకి కనీసం అరగంట ముందుగా వస్తారు పినాకపాణిగారు. ఆయన మా ఆఫీస్ సూపరింటెండెంట్. నేను ఎమ్డీగారి పి.ఏని కావడంవలన నాకు ఆఫీసులో ఆయనతో పని అట్టే ఉండదు. అయినా అందరినీ ఆకట్టుకునే ఆయన మంచితనం, ఎప్పుడూ చిరునవ్వుతో పలుకరించే ఆయన కలుపుగోరుతనం ఆయనపట్ల ఒక గౌరవ భావం పెంచుకునేలా చేసాయి.

సీట్లో కూర్చుంటూ ఆయనకి నమస్కారం పెట్టడం, చిరునవ్వుతో కూడిన ఆయన ప్రతి నమస్కారం స్వీకరించడం, డ్రాయర్లోంచి డైరీ తీసి 'శ్రీరామ' అని మూడుసార్లు రాసుకుని డైరీ మూసేసి డ్రాయర్లో పెట్టి ఆ రోజు పనికి శ్రీకారం చుట్టడం నాకు అలవాటైపోయి చాలాకాలమైంది. పినాకపాణిగారు అసలు ఆఫీసుకి సెలవు పెట్టిన దాఖలాలు నేను ఆఫీసులో చేరిన దగ్గరనుండి లేనట్టే.

''సెలవులన్నీ లేప్స్ అయిపోతున్నాయి. వాడుకోరెందుకు సార్?'' అని ఎవరైనా అడిగితే-

''ఆ.. సెలవు పెట్టి మాత్రం ఇంటి దగ్గర చేసేదేముంది?'' అని ఓ చిరునవ్వు నవ్వేస్తారు. ఆఫీస్ని ఒక దేవాలయంలా భావించే మనిషి. ముక్కుసూటిగా పోయే మనస్తత్వం. ప్రాణం మీదకొచ్చినా పక్కదారులు తొక్కరు ఆఫీసు వ్యవహారాల్లో. అందుకే ఆయనంటే చాలామందికి గౌరవం ఆఫీసులో. కొందరికి ఆపద్బాంధవుడిలా వారి పనుల్లో సాయపడుతూండడం వలనా, మరికొందరికి అవసరమైనప్పుడు ఆర్థికంగా సాయపడుతూండడంవలనా ఆయనంటే గౌరవమూ, భక్తీ!

''సారు ఇంకా రాలేదేమిటివాళ?'' ఆయన పక్కసీటులో కూర్చునే సెక్షన్ ఆఫీసర్ జంబులింగంగారిని అడిగాను.

''నేనూ అదే ఆలోచిస్తున్నాను. సెలవు కూడా పెట్టలేదు. ఎప్పుడూ అందరికంటే ముందే వచ్చేసే మనిషి ఇంకా రాలేదెందుకో? కేబినెట్ల తాళం చెవులు కూడా ఆయన దగ్గరే ఉన్నాయి. ఆయన ఇంటి ఫోను మొన్నటినుండీ పని చేయడంలేదు. రామూగాడిని స్కూటరిచ్చి పంపాను'' అన్నారు జంబులింగంగారు.

పినాకపాణిగారికి పూర్తిగా వ్యతిరేకం జంబులింగంగారు. బల్ల కింద నుండి చేతులు చాచే మనిషి. అయితే ఆయన బల్ల పినాకపాణిగారి బల్ల పక్కదే అవడంవల్ల ఆఫీస్కొచ్చే కాంట్రాక్టర్లని కాఫీ మిషతో ఆఫీస్ కాంటిన్కి తీసుకెళ్లి 'బేరాలు' కుదుర్చుకోవడం, ఆ సాయంత్రం ఏ బారులోనో 'సారాలు' తాగుతూ 'భారాలు' అందుకోవడం చేస్తూ వుంటారు. పినాకపాణిగారికి అన్నీ తెలుసు. 'ఇతడ్ని సన్మార్గంలో పెట్టు తండ్రీ!' అని సాత్వికంగా భగవంతుడ్ని తలచుకుంటారు. కానీ జంబులింగంగారిని మందలించరు అతడు ఆయనకి సబార్డినేట్ అయినా సరే! అలా అక్రమ సంపాదన ఉన్నా కూడా జంబులింగంగారికెప్పుడూ ఆర్థిక సంకటాలే. పాపం! పినాకపాణిగారే అడపాతడపా డబ్బు సర్దుతూ ఉంటారు. ఆ మధ్య మా ఆఫీస్ బోయ్ రామూ చెబితే తెలిసింది- జంబులింగంగారు పినాకపాణిగారికి పదివేలు బాకీ పడిపోయారని.

''మరి ఈయన సంపాదనంతా ఏమైపోతోందోయ్?'' అంటే-

''సారాకే సరిపోవడంలేదు. మహారాజుగారిదేమైనా రెగ్యులర్ బ్రాండా? ప్రీమియం బ్రాండు! పీటర్ స్కాచ్లూ, రాయల్ ఛాలెంజులూ తప్ప మరే సరుకూ పనికిరాదాయె'' అంటాడు రాము.

ఇంట్లో ఎదిగిన పిల్ల పెళ్లికి ఉందన్న ధ్యాస కూడా ఉండదు జంబులింగంగారికి. ఆ అమ్మాయి పెళ్లి ఎలా అవుతుందోనన్న భయం ఆఫీసులో నాలాంటివారికి అప్పుడప్పుడు కలుగుతుంది. కానీ ఆయనకటువంటి చీకూ చింతా ఏ కోశానా కనబడవు. అప్పటికీ మందు కంపెనీ కోసం తీసుకొచ్చిన ఏ మందభాగ్యుడో మందు కిక్కు ఎక్కువై 'పిల్ల పెళ్ళెలా చేస్తావ్'ని మనసులోని సందేహపు ముక్కలు కక్కితే 'ఇంకెంత కాలమోయ్, మరో మూణ్ణెల్లలో మన గద్దీ... కుక్కగారు రిటైరైపోతారుగా. మనం రెం... సంపాదించుకోవచ్చు. ఇతగాడి మంచి... చూసుకుని నూరు ఇవ్వవలసినవారు అరు... తున్నారు. ఈయనగారు కలం సన్యా... అప్పుడు చూపెడతాను నా తఢాకా!'' అం...

పినాకపాణిగారి లాంటి మంచిమనిషి రి... న్నారని మేం బాధపడుతూ ఉంటే జంబులిం... మాత్రం ఆ రోజు కోసం ఆత్రంగా ఎదు... న్నారు.

నా ఆలోచనల్లో నేనుండగా పినాకపాణిగా... వెళ్లివచ్చిన రాము మోసుకొచ్చిన వార్త విని ఉ... డ్డాను.

నమ్మశక్యంకాని వార్త!

ఆఫీసులో అందర్నీ కుదిపేసిన వార్త!

పినాకపాణిగారి మరణవార్త!

భోజనం చేసి ఆఫీసుకి బయలుదేరుతూ గుం... నొప్పిగా ఉందని సోఫాలో కూలబడ్డారుట ఉదయ... అంతే! మరుక్షణంలో కన్నుమూసారుట.

ఎమ్డీగారు కేంపులో ఉన్నారు. ఆయనకి ఫోనులో విషయం చెప్పి ఆఫీసుకి తాళాలు వేసి అంద... హుటాహుటిన ఆయనింటికి బయలుదేరాం. అప్ప... టికే పినాకపాణిగారిల్లు జనంతో కిటకిటలాడిపోతోంది. వసారాలో చాపమీద సుదీర్ఘ నిద్రలో ఉన్నారు పినాకపాణిగారు. భార్యని ఓదారుస్తున్నారు కొందరు ఆడ... వాళ్ళు. ఒక్కగానొక్క కొడుకు హైదరాబాద్లో ఉన్నాడు. మంచి పొజిషన్లోనే ఉన్నాడు అతడు. అప్పటికే ఈ వార్తని అతడికి ఫోను ద్వారా చేరవేసారుట.

నిన్న సాయంత్రంవరకూ మా అందరి మధ్య మసలిన వ్యక్తి ఈ ఉదయానికి విగత జీవుడయిపోయాడంటే మా కళ్లని మేమే నమ్మలేని స్థితి. ఇక నాలుగు దశాబ్దాలు ఆయన సహచర్యంలో గడిపిన ఆవిడ స్థితి ఎంత హృదయ విదారకంగా ఉంటుందో ఊహించుకోవచ్చు.

ఆ రోజు నాకాశ్చర్యం కలిగించిన మరో విషయమేమిటంటే- ఆయన రిటైర్మెంటు కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తూ వచ్చిన జంబులింగంగారు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోవడం. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న జంబులింగంగారిని ఓదార్చడం మాకు చాలా కష్టమైంది. అంతగా విలపిస్తున్న జంబులింగంగారిని చూస్తుంటే జాలి కలిగింది నాకు. ఎంతైనా పక్క పక్క సీట్లలో సంవత్సరాల తరబడి పని చేస్తూ వచ్చిన వ్యక్తులు. ఎక్కడికి పోతుంది ఆ స్నేహభావం? అంతవరకూ జంబులింగంగారిపై పెంచుకున్న దురభిప్రాయానికి నాలో నేనే సిగ్గుపడ్డాను. పినాకపాణిగారి రిటైర్మెంటుకోసం నక్కలా కాచుకుని కూచున్నాడని వీళ్ళూ వాళ్ళూ చెప్పిన మాటలు గుడ్డిగా నమ్మినందుకు నన్ను నేనే నిందించుకున్నాను. ఆ రోజుతో ఆయన పట్ల నాకు చులకన భావం పూర్తిగా పోయింది.



• • •

పినాకపాణిగారు చనిపోయి పదిహేను రోజులైపోయింది. ఆయన లేని లోటుకి క్రమక్రమంగా అలవాటు పడుతున్నాం. జంబులింగంగారు మాత్రం పినాకపాణిగారి ఖాళీ సీటువైపు మధ్యమధ్యలో పిచ్చి చూపులు చూస్తూ బాధపడుతూ ఉండడం నేను గమనిస్తూనే ఉన్నాను. పెద్దకర్మ రోజు అందరం వెళ్లాం. జంబులింగంగారు మాత్రం రాలేదు. పాపం, ఆయనింకా షాకు నుండి కోలుకోలేదనుకుని సరిపెట్టుకున్నాం.

ఆ రోజు లంచ్ అవర్లో కేంటీన్లో నేను భోజనం చేస్తూ ఉండగా హడావుడిగా రాము వచ్చాడు నా దగ్గరకు.

''అయ్యగారు! యస్ఓగారు ఎందుకు అంతగా బాధపడుతున్నారో తెలుసా?'' అన్నాడు.

''పది సంవత్సరాలనుండి పక్కపక్క సీట్లలో పని చేస్తూ వచ్చారు. మరి ఆయనకి బాధ ఉండదూ?'' అన్నాను మామూలుగా.

''అబ్బే! అది కాదండీ. అసలు విషయం మీకు తెలియదు. నాకూ ఇప్పుడే తెలిసింది'' అన్నాడు ఏదో వినరాని వార్త విన్నట్లు ముఖం పెట్టి.

''ఏమిటీ అసలు విషయం?'' అన్నాను ఆత్రుతగా.

''పినాకపాణిగారు చనిపోయిన ముందురోజే యస్ఓ గారికి కోపరేటివ్ లోను సొమ్ము వచ్చింది. ఆ లోను పదివేలూ పినాకపాణిగారి సంవత్సరాల తరబడి ఉన్న అప్పు తీర్చేసారుట. ఆ మర్నాడే పినాకపాణిగారు పోయారు. ఆ లోను మరొక్కరోజు ఆలస్యంగా వచ్చి వుంటే పదివేలూ మిగిలి ఉండేవి కదా అనే బాధ ఒకటీ! ఇక అన్ని సంవత్సరాలుగా తీర్చని అప్పు ఇంత హఠాత్తుగా తీర్చడానికో కారణం ఉంది. వచ్చే నెలలో పినాకపాణిగారు రిటైరైపోతున్నారు కదా. రిటైర్మెంటు సొమ్ము కొన్ని లక్షలు వస్తుంది ఆయనకి. అసలే భోళాశంకరుడు పినాకపాణిగారు. అందులోనూ ఆయన వీక్‌పాయింట్ పట్ల బాగా అవగాహన కలిగిన వారాయె యస్.ఓ గారు. పాత బాకీ ఇప్పుడు తీర్చేస్తే అప్పుడు రిటైర్మెంటు సొమ్ములో ఏవో మాయ మాటలు చెప్పి కనీసం యాభైవేలు ప్రస్తుతానికి టెండర్ పెట్టి ఆనక ఎగ్గొట్టొచ్చు అనే ప్లాను మరొకటీ వేసారు యస్ఓ గారు. ఇలా రెండు విధాలుగా నష్టపోయినందుకు కుమిలిపోతున్నారు'' అంటున్న రాము మాటలకి నా ఒళ్ళు జలదరించింది.

''రిటైరయ్యాక పోయినా నాకీ బాధ ఉండేదికాదు'' అని పినాకపాణిగారిని తలచుకుంటూ కుమిలిపోయే జంబులింగంగారిలో ఇంత కుత్సితమైన భావం ఉందంటే ఎవరికి మాత్రం గగుర్పాటు కలగదు?

★